సాక్షి చిత్తూరు

మంగళవారం । 9 । ఏప్రిల్ । 2024



ఒకే రోజు 1,242 రాజీనామాలు

టీడీపీ వైఖరికి నిరసనగా సోమవారం జిల్లాలోని మొత్తం 1,242 మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు. - 2లో



బాధ్యతగా విధుల నిర్వహణ

నోడల్ అధికారులు ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. - 2లో

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ మంగళవారం(సా)	సహార్ బుధవారం(ఉ)
చిత్తూరు	6.30	4.43
పుంగనూరు	6.32	4.47

న్యూస్‌రీల్

వరసిద్ధుని ఆలయానికి ఉగాది శోభ



పుష్పాలంకరణలో నిమగ్నమైన సిబ్బంది

కాణిపాకం (చిత్తూరు రూరల్): కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయం ఉగాది శోభను సంతరించుకుంది. తెలుగు సంవత్సరాది వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారు సర్వం సిద్ధం చేశఋరు. అందులోభాగంగా ఆలయం, మండపాలను సుందరంగా ముస్తాబు చేశారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం స్వామివారు మండపంలో కొలువై భక్తులకు దర్శనమివ్వనున్నారు. అలాగే మూలస్థానంలోని స్వామివారికి విశేష అభిషేకం, పూజలు నిర్వహించనున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించనున్నారు.

కోతలు లేకుండా విద్యుత్

చిత్తూరు కార్పొరేషన్ : వేసవిలో సైతం విద్యుత్ కోతలు లేకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు ట్రాన్స్‌కో ఎస్ఈ కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అదనపు లోడ్ ఉన్న ప్రాంతాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లకు సామర్థ్యం పెంచాలని ఆదేశించారు. వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు సకాలంలో మరమ్మతులు చేయించాలని స్పష్టం చేశారు. ఎక్కడైన విద్యుత్ సమస్యలుంటే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.

జేఈఈ మెయిన్స్‌కు 11 మంది గైర్హాజరు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని వేము ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం మూడో రోజు నిర్వహించిన జేఈఈ మెయిన్స్‌కు 11 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు సిటీ కో–ఆర్డినేటర్ సుబ్రమణ్యం తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మొత్తం 167 మంది విద్యార్థులకు గాను 156 మంది పరీక్షకు హాజరైనట్లు వెల్లడించారు.

13న సివిల్ జడ్జి పోస్టులకు పరీక్ష

చిత్తూరు అర్బన్: తిరుపతిలోని జూపార్క్ బైపాస్ రోడ్డులో ఉన్న అయాన్ డిజిటల్ జోన్ కేంద్రంలో ఈనెల 13వ తేదీన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పోస్టుల భర్తీకి పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, అభ్యర్థులు 15 నిముషాల ముందుగా రావాలని సూచించారు.


వడదెబ్బపై అప్రమత్తం



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఏపీడీ గంగాభవాని

తవణంపల్లె: వేసవి నేపథ్యంలో ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని డ్వామా ఏపీడీ (అదనపు పీడీ) గంగాభవానీ సూచించారు. సోమవారం మండలంలోని ఎగువతవణంపల్లె, తవణంపల్లె పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి పనులను పరిశీలించారు. ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల ఉదయం, సాయంత్రం పూట మాత్రమే పనులు చేయాలని సూచించారు. గిట్టుబాటయ్యే పనులను మాత్రమే ఎంపిక చేసుకొని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఓ లలిత పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు



తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి ఆదివారం అర్ధరాత్రి వరకు 73,801 మంది స్వామివారిని దర్శించుకోగా, 23,055 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.72 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

సేవ.. సాయం

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నానుడిని నిజం చేస్తూ.. అభాగ్యులకు ఆత్మబంధువుగా నిలుస్తూ.. విపత్కర పరిస్థితుల్లో ఆపన్నహస్తం అందిస్తూ.. నిరంతరం ప్రజాసేవలో ముందడుగు వేస్తూ.. పేదల అభ్యున్నతే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తూ.. మానవసేవే మాధవసేవ అనే లోకోక్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది 'రోజా చారిటబుల్ ట్రస్ట్'. మంత్రి ఆర్కే రోజా ఆధ్వర్యంలో గుడి.. బడి.. ఆస్పత్రుల అభివృద్ధికి.. విద్యార్థులు.. గర్భిణులు.. వృద్ధులు.. దివ్యాంగులకు అండగా తోడ్పాటునందిస్తోంది. నమ్ముకున్న ప్రజానీకానికి నిత్యం చిత్తశుద్ధితో విశేష సేవలందిస్తోంది.

- అభాగ్యులకు ఆపన్నహస్తం అందిస్తూ..
- నిరంతరం పేదల అభ్యున్నతికి కృషి చేస్తూ..
- మానవత్వం.. మానవీయతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ..
- ప్రజలకు అండగా రోజా చారిటబుల్ ట్రస్ట్



నగర ప్రభుత్వాస్పత్రిలో గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న మంత్రి రోజా (ఫైల్)



కోవిడ్ సమయంలో ట్రస్ట్ ద్వారా మందుల పంపిణీ (ఫైల్)

నగరి : ప్రజలు అందించిన విజయం వారికి సేవ చేయడానికే.. పెత్తనం చెలాయించడానికి కాదని అక్షర సత్యంగా నిరూపిస్తున్నారు మంత్రి ఆర్‌కే రోజా. అందులో భాగంగా సాయం అంటూ వచ్చేవారి కోసం 'రోజా చారిటబుల్ ట్రస్ట్' ఏర్పాటు చేసి విస్తృతంగా సేవలందిస్తున్నారు. సుమారు ఐదేళ్లుగా ట్రస్టు ద్వారా సేవాకార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే నగరి, పుత్తూరు ప్రభుత్వాస్పత్రులకు చికిత్స నిమిత్తం విచ్చేసే గర్భిణులకు ప్రతి బుధవారం నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నారు. మీరాసాహెబ్ పాళెం అనే కుగ్రామంలో వసతుల లేవని ఒక చిన్నారి రాసిన లేఖకు మంత్రి రోజా వెంటనే స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజున ఆ గ్రామాన్ని దత్తత తీసుకుని అద్భుతంగా అభివృద్ధి చేశారు.

చదువులకు సాయం

తల్లిదండ్రులు లేని పుష్పకుమారి, తాహిర్ అనే పేద విద్యార్థులను దత్తత తీసుకుని వారిని మెడిసిన్ చదివిస్తున్నారు. ఫీజులు కట్టలేని ఎందరో విద్యార్థులకు తన ట్రస్టుద్వారా ఫీజులు చెల్లిస్తున్నారు. వారికి అవసరమైన స్మార్ట్ ఫోన్లు, విద్యాసామగ్రి అందిస్తున్నారు.

అడిగిన వారికి లేదనకుండా..

పుత్తూరు డిగ్రీకళాశాలకు రూ.12.50 లక్షల వ్యయంతో సెమినార్ హాలు, విద్యార్థులకు రూ.2.20 లక్షలు విలువైన కుట్టుమిషన్లు, పాఠశాలకు వాటర్ ఫిల్టర్లు, ఫ్యాన్లు, గ్రామాల్లో ఆర్‌ఓ ప్లాంట్‌లు, డబ్బులు లేక ఇళ్ల నిర్మాణాలు ఆగిన పేదలకు 5,200 సిమెంటు బ్యాగ్‌లు, ఆలయాలకు నంది వాహనాలు, ఆధునికీకరణకు ఆర్థిక సాయం, శ్మశానాలకు మహాశివుని విగ్రహాలు, కళాకారులకు సంగీత పరికరాలు, వృద్ధులకు చెవిటి మిషన్లు, వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సాయం, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు, రూ.3 లక్షల నిధులతో టవర్‌క్లాక్ నవీనీకరణ, ఇతర రాష్ట్రాలకు వెళ్లే క్రీడాకారులకు రవాణా ఖర్చులు అంటూ ఎన్నెన్నో సేవలను ట్రస్టు ద్వారా అందించారు. అడిగిన వారికి లేదనకుండా మంత్రి రోజా చేయూతనందిస్తూ మానవత్వాన్ని చాటుకుని మానవీయతకు ప్రతిరూపంగా నిలుస్తున్నారు.

దివ్యాంగులకు చేదోడుగా



నగరిలో వికలాంగునికి మూడుచక్రాల సైకిల్

దివ్యాంగులకు బైక్‌లు, మూడు చక్రాల సైకిళ్లను ఎప్పటికప్పుడు పంపిణీ చేస్తున్నారు. ఇది కేవలం మానవత్వంతోనే చేస్తున్నారు కానీ, ఓట్ల కోసం కాదని ఆమె ఎప్పుడూ చెబుతుంటారు. అందులో భాగంగానే విజయవాడకు చెందిన ఒక దివ్యాంగుని కుటుంబానికి ముఖ్యమంత్రి పుట్టిన రోజున రూ.4 లక్షలు అందించారు. ఆ నగదుతో దుకాణం పెట్టించి ఉపాధి కల్పించడం విశేషం.

క్రీడాకారులకు ప్రోత్సాహం

రోజా చారిటబుల్ ట్రస్టుద్వారా నగరిలో జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడాకారులకు భోజన సౌకర్యాలతో పాటు, క్రీడాసామగ్రి, బహుమతులు అందిస్తూ, వారు జాతీయ స్థాయికి ఎదిగేలా సహకారం అందించారు. స్కేటింగ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.2లక్షల మేర ఆర్థిక సాయం చేశారు.



బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో మంత్రి రోజా (ఫైల్)

చూపు ప్రసాదించారు



కంటి చూపు తగ్గిపోవడంతో నానా అవస్థలు పడేవాడిని. అలాంటి సమయంలో రోజమ్మ వైద్య శిబిరాలు నిర్వహించి కంటి పరీక్షలు చేయించి ఉచితంగా ఆపరేషన్ చేయించారు. మా వెంట వచ్చిన సహాయకులకు కూడా ఆ సమయంలో భోజనం పెట్టి మరీ పంపించారు. ఆపరేషన్ తర్వాత కంటి చూపు బాగుంది. ఆమెకు ఎప్పుడూ రుణపడి ఉంటా. నాలాగే ఎందరికో ఆమె చూపు ప్రసాదించారు.

– నామదేవరెడ్డి, ఎలకాటూరు(నింద్ర)

జాతీయ స్థాయిలో అవకాశం



గతంలో బాల్ బ్యాడ్మింటన్ అంతర్రాష్ట్ర పోటీలకు శ్రీకాకుళం, విశాఖపట్నం, కర్నూలు అంటూ వెళ్లాల్సి వచ్చేది. రోజా చారిటబుల్ ట్రస్టు ద్వారా నగరిలోనే అంతర్రాష్ట్ర పోటీలు నిర్వహించారు. ఇక్కడ నుంచే నాకు జాతీయ స్థాయి పోటీలో పాల్గొనే అవకాశం దక్కింది. నగరి నుంచి ఎంపికైన రాష్ట్ర జట్టు జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇది మంత్రి రోజా ట్రస్ట్ ద్వారా క్రీడాకారులకు అందించిన ప్రోత్సాహమే.

– భానుప్రకాష్, నగరి

విపత్తు సమయంలో విస్తృత సేవలు



ఆస్పత్రికి బెడ్లు, ఇతర సామగ్రిని అందిస్తున్న మంత్రి రోజా (ఫైల్)

కోవిడ్ సమయంలో రోజా చారిటబుల్ ట్రస్టు ద్వారా నియోజకవర్గంలోని అన్ని ఆస్పత్రులకు మంచాలు, బెడ్లు, సెలైన్ స్టాండ్లు, కుర్చీలు, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు వితరణగా అందించారు. అలాగే ఊరూరా ప్రజలకు నిత్యావసర సరుకులు, కూరగాయలను పంపిణీ చేశారు. ఎక్కడికక్కడ క్వారెంటైన్‌లు ఏర్పాటు చేసి కోవిడ్ బాధితుల ప్రాణాలను కాపాడారు. ఇందుకోసం దాదాపు రూ.3 కోట్లకు పైగా ఆమె సొంత నిధులు వెచ్చించారు. తుపాను వేళ వరద ప్రభావిత ప్రాంతాల్లోను రోజా చారిటబుల్ ట్రస్ట్ ఎనలేని సేవలను అందించింది. నగరిలో ట్రస్టు తరఫున రెండు పర్యాయాలు కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. 640 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించి చూపు ప్రసాదించారు.



కంటి ఆపరేషన్లు చేసుకున్న వృద్ధులు (ఫైల్)

దేవుడిచ్చిన తల్లి



చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయా. నా అనేవాళ్లు ఎవరూ లేరని నేను పెట్టిన కన్నీరు, పడిన బాధ భగవంతుడిని కరిగించిందేమో. నాకు మరోతల్లిగా రోజమ్మను ప్రసాదించాడు. ఎవరూ లేని నాకు నేడు అన్నీ మా రోజమ్మే. అమ్మ చలవతో నేడు నాకూ ఒక కుటుంబం ఏర్పడింది. నాలాగా ఎంతో మంది ఉన్నత చదువులకు సాయం చేస్తున్న మా అమ్మే నాకు ఆదర్శం. రోజమ్మే నాకు నీట్ శిక్షణ ఇప్పించింది. నాకు మెడిసిన్‌లో సీటు వచ్చినపుడు నా కన్న తల్లి ఉంటే ఎంత సంతోషపడేదో అంతకన్నా ఎక్కువగా ఆమె ఆనందపడ్డారు. నేను వైద్య వృత్తిలో ఉన్నత స్థితికి చేరుకొని అమ్మ పేరు నిలబెడతా. రోజమ్మ గర్వపడేలా ప్రజాసేవ చేసి ఆమె రుణం తీర్చుకుంటా.

– పుష్పకుమారి, ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం, తిరుపతి

తల్లి మనసుతో అర్థం చేసుకున్నారు



ఆస్పత్రికి చికిత్సకు వచ్చే గర్భిణులకు పౌష్టికాహారం అందించడం గొప్ప విషయం. సాటి మహిళగా ఒక తల్లిగా మా కష్టాలను ఆమె గ్రహించారు. అందుకే మహత్తర కార్యక్రమం చేపట్టారు. ఇదివరకు ఆస్పత్రికి వైద్య పరీక్షలకు విచ్చేసే సమయంలో భోజనానికి చాలా ఇబ్బంది పడేవాళ్లం. ప్రస్తుతం ఆ సమస్య లేదు. రోజా చారిటబుల్ ట్రస్టు ద్వారా మాతో పాటు వెంట వచ్చే పిల్లలకు కూడా పౌష్టికాహారం అందుతోంది. మంత్రి రోజమ్మకు కృతజ్ఞతలు.

– జి. లక్ష్మి, గేటు పుత్తూరు

నా ప్రాణం కాపాడారు



కోవిడ్ బారిన పడిన సమయంలో రోజా చారిటబుల్ ట్రస్టు వారు కేకేసీ కళాశాలలో ఏర్పాటు చేసిన క్వారెంటైన్‌లోనే నన్ను చేర్పించారు. పూర్తిగా కోలుకునేంత వరకు వైద్యం అందించారు. ప్రతి రోజూ చక్కటి పౌష్టికాహారం పెట్టారు. మంత్రి తన ట్రస్టు ద్వారా ఏర్పాటుచేసిన క్వారెంటైన్ కారణంగానే నేను త్వరితగతిన రికవరీ అయ్యాను. మా కుటుంబం యావత్తూ దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు మంత్రి రోజమ్మ నేనున్నానంటూ వచ్చి నా ప్రాణం కాపాడారు. ఏం చేసినా ఆమె రుణం తీర్చుకోలేం.

– ఎస్.రామమూర్తి, ముడిపల్లి

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతలు



పార్టీలో చేరిన నేతలతో డిప్యూటీ సీఎం నారాయణస్వామి

వెదురుకుప్పం : మండలంలోని పలువురు టీడీపీ నేతలు డిప్యూటీ సీఎం నారాయణస్వామి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. సోమవారం జీడీనెల్లూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో వెదురుకుప్పం మాజీ సర్పంచ్ చిరంజీవిరెడ్డి, మారేపల్లె మాజీ సర్పంచ్ రమేష్‌రెడ్డి, నేతలు భాస్కర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సుగ్రీవరెడ్డి, ఎర్రయ్య, పెద్ద ఎర్రయ్య, ధర్మయ్య, చిరంజీవులు, పాట్టయ్య, కృష్ణారెడ్డి, దేవరెడ్డి తోపాటు 50 కుటుంబాలవారు ఉన్నారు.

గంగవరంలో..

గంగవరం: మండలంలోని గండ్రాజుపల్లి పంచాయతీ జంగాలపల్లెకు చెందిన పలువురు టీడీపీ నేతలు ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన రవి, అగస్తి, ఈశ్వర్, భాస్కర్ తదితరులకు ఎమ్మెల్యే వెంకటేగౌడ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పార్టీలో చేరిన వారు స్పష్టం చేశారు.



కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పకడ్బందీగా సరిహద్దు చెక్‌పోస్టులు



మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్, పక్కన ఎస్పీ మణికంఠ, జేసీ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని సరిహద్దు చెక్‌పోస్టులను పకడ్బందీగా నిర్వహించాలని, తనిఖీలను పక్కాగా చేపట్టాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్పీ మణికంఠ, జేసీ శ్రీనివాసులుతో కలిసి ఎన్నికల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు అనుమతులు ఇచ్చిన వాహనాలపై కూడా అనుమానం వస్తే ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందాలు తనిఖీ చేయవచ్చని తెలిపారు. ఈ నెల 18వ తేదీన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతోందని, తనిఖీ బృందాలు మరింత బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు. వాహనాల తనిఖీల్లో రూ.50 వేలకు పైగా పట్టుబడినా సరైన ఆధారాలు ఉంటే విడిచిపెట్టాలన్నారు. ఆధారాలు లేకుండా అధిక మొత్తంలో నగదు పట్టుబడితే ఇన్‌కంట్యాక్స్ అధికారులకు అప్పగించాలని కోరారు. సీజ్ చేసిన నగదును వెంటనే ట్రెజరీల్లో అందజేయాలని తెలిపారు. సంబంధిత వ్యక్తులకు సరైన రశీదును అందించి నగదును తిరిగి పొందవచ్చని సూచించారు. వాహనాల తనిఖీ సమయంలో తప్పనిసరిగా వీడియో కవరేజ్ చేయించాలని ఆదేశించారు. పోస్టాఫీసులు, బ్యాంకుల నుంచి నగదు తరలిస్తుంటే ముందస్తుగా సంబంధిత ఆర్‌ఓకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఎస్పీ మణికంఠ మాట్లాడుతూ ఇంటింటి ప్రచారం చేసే రాజకీయ పార్టీల నేతలు ముందుగానే సంబంధిత ఎస్ఐలకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రచార సమయంలో బాణసంచా పేల్చకూడదని తెలిపారు. నగదు, మద్యం, వివిధ రకాల వస్తువులు సీజ్ చేసినప్పుడు వాటిని తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. తనిఖీల్లో ఎలాంటి పొరబాట్లు లేకుండా జాగ్రత్తగా పరిశీలించాలని స్పష్టం చేశారు. సక్రమంగా పరిశీలించకుండా ఏవీ సీజ్ చేయకూడదని చెప్పారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ఉంటుందన్నారు. ఆయా కెమెరాలు కలెక్టర్, ఎస్పీకి లింక్ అయి ఉంటాయని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద అదనపు సిబ్బందిని నియమించనున్నట్లు వెల్లడించారు.

సదుంలో ఇఫ్తార్ విందు



ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

సదుం: మండల కేంద్రంలోని జామియా మసీదులో ముస్లింలకు సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కఠోర నియమాలతో ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలు అల్లాహ్ సూచించిన మార్గంలో పయనించాలని మత పెద్దలు సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ రసూల్‌సాబ్, మాజీ సర్పంచ్ సయ్యద్‌బాషా, ఖమ్రుద్దీన్, షబ్బీర్, అంజాద్, అజ్మ, ముబారక్, బావాజాన్ పాల్గొన్నారు.

ముగిసిన 'పది' మూల్యాంకనం

చిత్తూరు కలెక్టరేట్ : చిత్తూరులోని పీసీఆర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షల మూల్యాంకనం సోమవారంతో ముగిసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన మొత్తం 1,77,909 అన్ని సబ్జెక్టుల జవాబుపత్రాలను 1,910 మంది మంది టీచర్లు మూల్యాంకనం చేశారు. ప్రక్రియను డీఈఓ దేవరాజు, డీవైఈఓ చంద్రశేఖర్, జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ చౌడేశ్వరి పకడ్బందీగా పర్యవేక్షించారు.

మీ ఆప్తుల అంత్యక్రియలు, నిర్యాణం సమాచారం వర్ధంతి, జయంతిల నివాళులు ప్రకటనల కోసం సంప్రదించండి.

మీ ఉన్నతికై శ్రమించిన ఆత్మీయుల జ్ఞాపకాలు, నివాళులు బంధుమిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు సమాచారం తెలియజేసే అవకాశం.

సాక్షి దినపత్రికలో అంతిమయాత్ర, శ్రద్ధాంజలి, వర్ధంతి, జ్ఞాపకార్థకూడిక తదితర ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో వున్నారు.

డిస్కౌంట్

SAKSHI 99122 20586, 97054 44179

Mail id: tptadvtsakshi@gmail.com


పుంగనూరు : మున్సిపల్ కమిషనర్‌కు రాజీనామా పత్రాలు అందిస్తున్న వలంటీర్లు


పుంగనూరు మండలంలో..


పలమనేరులో..


శాంతిపురంలో..


గుడుపల్లెలో..


రామకుప్పంలో..

ఒకే రోజు 1,242 రాజీనామాలు

- టీడీపీ నేతల వేధింపులపై వలంటీర్ల ఆగ్రహం
- మూకుమ్మడిగా రిజైన్ చేస్తున్న సేవాసైన్యం
- పుంగనూరు నియోజకవర్గంలో 498 మంది
- పలమనేరులో 101.. కుప్పంలో 625 మంది
- చిత్తూరు రూరల్‌లో 18 మంది రాజీనామా

టీడీపీ నేతల వైఖరిపై వలంటీర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిత్తశుద్ధితో సేవలందిస్తుంటే ఆరోపణలు గుప్పించడంపై మండిపడుతున్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పనిచేస్తుంటే వేధించడంపై ఆవేదన చెందుతున్నారు. స్వార్థ రాజకీయాల కోసం నిస్వార్థంగా విధులు నిర్వర్తిస్తున్న తమపై బురదజల్లడంపై రగలిపోతున్నారు. తెలుగుదేశం, జనసేన అధినేతల కుట్రలను సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజానీకానికి అండగా నిలబడిన తమపై కక్ష సాధింపులకు దిగితే తిరుగుబాటు తప్పదని హెచ్చరిస్తున్నారు. అందులో భాగంగానే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం ఒక్కరోజే జిల్లావ్యాప్తంగా పుంగనూరు నియోజకవర్గంలో 498 మంది, కుప్పం నియోజకవర్గంలో 625 మంది, పలమనేరు నియోజకవర్గంలో 101 మంది, చిత్తూరు రూరల్ మండలంలో 18 మంది మొత్తం 1,242 మంది వలంటీర్లు రాజీనామాలను సమర్పించారు. ఇకపై ప్రజాప్రభుత్వానికి మద్దతుగా కార్యక్షేత్రంలోకి దిగుతున్నట్లు ప్రకటించారు.

- పుంగనూరు/పలమనేరు/బైరెడ్డిపల్లె/పెద్దపంజాణి/శాంతిపురం/రామకుప్పం/గుడుపల్లె/కుప్పం రూరల్/ చిత్తూరు రూరల్


బైరెడ్డిపల్లెలో..


కుప్పం రూరల్‌లో..


చిత్తూరు రూరల్‌లో..



పశుగ్రాస పంటలపై అవగాహన

ఐరాల : పశుగ్రాస పంటలపై రైతులకు తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థినులు అవగాహన కల్పించారు. సోమవారం మండలంలోని పాతపాళ్యం, 35 యర్లంపల్లెలో గ్రామీణ చిత్రపట ప్రదర్శనలు నిర్వహించారు. అందులో భాగంగా పంటల సరళి, సాగు విధానం, చీడపీడల నివారణ, పల్లెల్లోని వనరులు, నీరు, నేల లక్షణాలను చిత్రపటాల ద్వారా వివరించారు. ప్రధానంగా మండలంలో వరి, వేరుశనగ, మామిడిని అధికంగా సాగు చేస్తున్నారని తెలిపారు. మామిడి పిందె దశలో ఉన్నందున నీటి తడులను క్రమం తప్పకుండా ఇవ్వాలని సూచించారు. ఊడ, కాయ దశలోని వేరుశనగ పంటకు పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటరు నీటికి లేదా 0.5 శాతం 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలని వెల్లడించారు. నాణ్యమైన పశుగ్రాసాన్ని పాడి పశువులకు అందించడం ద్వారా పాల ఉత్పత్తిని పెంచుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు రెడ్డిరాయు, నాగమణి, అధ్యాపకుడు ఎంవీఎస్ చలం, ఏఓ వరలక్ష్మి పాల్గొన్నారు.


చిత్రపటం చూపుతున్న విద్యార్థినులు

బాధ్యతగా విధుల నిర్వహణ


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : ఎన్నికల కంట్రోల్ రూమ్‌లో పనిచేసే అధికారులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని నూతన స్పందన భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా ఎన్నికల మానిటరింగ్ కంట్రోల్ రూమ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి విభాగాన్ని పరిశీలించి పలు సూచనలిచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కంట్రోల్‌రూమ్‌లో షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వర్తించాలన్నారు. తనిఖీల సమయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జేసీ శ్రీనివాసులు, డీఆర్‌ఓ పుల్లయ్య పాల్గొన్నారు.

నిబద్ధతతో పనిచేయండి

ఎన్నికల నోడల్ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నోడల్ అధికారులకు కేటాయించిన విధులు తూచా తప్పకుండా నిర్వర్తించాలన్నారు. నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు.

1,266 లోకేషన్‌లలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద విభిన్నప్రతిభావంతులకు వీల్‌చైర్ ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్, సిబ్బందిని తీసుకెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీడియో, వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని వెల్లడించారు. నోడల్ అధికారులు ప్రతి రోజు నివేదికలను సంబంధిత ఆర్‌ఓలకు తప్పనిసరిగా పంపాలని స్పష్టం చేశారు. సమావేశంలో జేసీ శ్రీనివాసులు, డీఆర్‌ఓ పుల్లయ్య పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ అడ్మిషన్స్ FAST TRACK: (ఇంటర్/ డిగ్రీ/ డిప్లొమా /బీటెక్ ఫెయిల్) ఇండియా/UK/ USA/ యూరోప్‌లో MS/MBA/MBBS/LLB/PG/ PHD/ ఫార్మసీ/నర్సింగ్ బీసీ అవకాశం: 7999080835

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629

DISTANCE EDUCATION

■ One Sitting/Regular 10th Inter NIOS APOSS Degree, PG SVU Nagarjuna University Guidelines for B.Tech Failed Students NICC,Tirupati, 9392578108, 9182754522.

Real Estate

BUILDING FOR SALE

■ తిరుపతి STVనగర్ G+3 రిజిస్టర్డ్ మరియు మునిసిపల్ అప్రూవల్ కొలతలు 20x23=460 Sqft బిల్డింగ్‌ను అమ్మబడును. ✆ 8978227565, 9885690765.

FLATS FOR SALE

■ ఈస్ట్&నార్త్ Face 2 BHK Flats, శ్రీనివాసపురం పార్క్ ప్రక్కన, తిరుపతి New Construction with Quality మెటీరియల్ & Good వాటర్ & వెంటిలేషన్ 5th Slab going. 9949866778.

LESE / RENT

■ 2 Units Available for Office use or light weight products Godown 5000+5000 Sqft (1st Floor) avilable for monthly rent or yearly Lease Renigunta Main road TPT. ✆7330826308.

PLOTS FOR SALE

■ Tuda Approved Plots available in Bhanu & Sri Shakti Gardens,Near Fastest Growing Tirupati International Air Port Corridor. ✆ 9542003777.

■ తిరుపతి, అన్నమయ్య సర్కిల్ నుండి 6 K.Mలో CPR & విష్ణు ప్రియా విల్లాస్, ఆకార్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, శ్రీ చైతన్య కాలేజస్ దాటగానే C.రామాపురం వద్ద 100 Feet మెయిన్ రోడ్డు, జైన్ టెంపుల్ ప్రక్కన, శ్రీ పద్మావతి లీలాకృష్ణ గార్డెన్స్ Phase 1 నందు, అపార్ట్‌మెంట్, విల్లాస్, ఇల్లు కట్టుకునే Tuda అప్రూవ్ లేఅవుట్ వెనుక మా Phase 2 నూతన వెంచర్ త్వరలో ప్రారంభం. Plots రిజిస్ట్రేషన్స్ జరుగుచున్నవి.7386143336.

■ IIT తిరుపతి ఏర్పేడు వెంకటగిరి నేషనల్ హైవేకి దగ్గర TTD ఉద్యోగుల ఇళ్ల స్థలాల ప్రక్కన అయోధ్య టౌన్‌షిప్ నందు ఫైనల్ అప్రూవ్ ప్లాట్లు కలవు. డైరెక్ట్ ఓనర్.9502774175, 7995992114.

■ తిరుపతి బస్టాండ్ నుండి 9 K.Mలో తాజ్ 5 స్టార్ హోటల్, రాహుల్ బిజినెస్ సెంటర్, తనపల్లి సుబ్రహ్మణ్యం స్వామి టెంపుల్ దాటగానే కమ్మపల్లి దగ్గర వెంటనే ఇల్లు కట్టుకునే Plots & విద్యానగర్ కాలనీ పక్కన L.S.నగర్ నందు కొత్త అపార్ట్‌మెంట్‌లో 2 BHK Flats అమ్మబడును. 9063731718.

■ ఏర్పేడు-వెంకటగిరి నేషనల్ హైవేకి అతి చేరువలో DTCP అప్రూవల్ లేఅవుట్‌లో 1 Sq. Feet 500 రూ. మాత్రమే, తక్షణ గృహ నిర్మాణానికి అనువైన ప్లాట్లు కలవు. 9966066111.

Wanted

■ శ్రీకృష్ణ ఆటో ఫైనాన్స్ నందు పని చేయుటకు ఆటో డ్రైవింగ్ తెలిసిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. అ: ఇంటర్/డిగ్రీ, జీ: 12000/- నుండి 15000/- తిరుపతి ✆ 7799601292

■ ప్రముఖ Govt(R) Co. కి మండలాల వారిగా పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. అ:10th-డిగ్రీ, జీ:22,000- 30,000 ట్రైనింగ్ ఇవ్వబడును.✆ 8008830057.

■ బెంగుళూరులో సెక్యూరిటీగార్డ్స్ జీ:12,000, సెక్యూరిటీ సూపర్‌వైజర్15,000తిరుపతిలో ఆఫీస్ బాయ్, ప్యాకింగ్ హెల్పర్స్ కావలెను. రూం, భోజనము ఫ్రీ. ✆ 8904040900, 9989139239.

■ తిరుపతి APSRTC బస్టాండ్‌లోని పార్సిల్ కౌంటర్ నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను. సంప్రదించండి సెల్: ✆ 8688818881.

■ కుర్చీలు కుట్టుటకు టైలర్స్ కావలెను. పీస్‌రేట్ ప్రకారం రోజుకి 15 నుండి 20 కుర్చీలు ఇవ్వబడును. (ఒక కుర్చీకి రూ.150-180). తిరుపతి, సెల్: 9182722085, 9885596713.

■ సెక్యూరిటీగార్డ్స్ ASO రేణిగుంటలో పని చేయుటకు కావలెను. 12 గంటల డ్యూటీ. 45 సం. లోపు వయసు ఉండాలి. మగవారు మాత్రమే. 72880 04466, 95811 45847.

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500 rs. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 9502615217, 9059663584

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 7995984445

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని కచ్చితంగా పరిశీలించవలసిందిగా ప్రత్యేకంగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వాణిజ్యలైన్ల ప్రకటనకు రూ. :375/- ప్రతి ప్రకటనపై
అదనపు లైనుకు రూ.:90/- G.S.T 5% అదనం

CONTACT : 9440166091, 9951602970

'కోడ్' నిబంధనలు బేఖాతర్


ఎన్టీఆర్ సుజల స్రవంతి పేరుతో ఉన్న వాటర్ ప్లాంట్

గుడిపాల: మండలంలోని కోలావూరులో వాటర్ ప్లాంట్‌కు టీడీపీ గుర్తులను అధికారులు పట్టించుకోలేదు. టీడీపీ అభ్యర్థి గురజాత జగన్‌మోహన్ స్వగ్రామమైన కోలావూరులో ఎక్కడ చూసినా టీడీపీ రంగులే కనిపిస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రకటనలు, ఫొటోలకు రంగు లేసిన అధికారులకు ఇవేమీ కనిపించకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు.

చికిత్సపొందుతూ వృద్ధుడి మృతి


మృతి చెందిన చిన్నబ్బ

బంగారుపాళెం: మండలంలోని కేజీసత్రం వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. వివరాలు.. తవణంపల్లె మండలం కొత్తగొల్లపల్లెకు చెందిన చిన్నబ్బ(57) కూలిపని కోసం కేజీ సత్రానికి వచ్చాడు. ఆదివారం సాయంత్రం కేజీ సత్రం క్రాస్ వద్ద పలమనేరు నుంచి చిత్తూరు వైపు వెళుతున్న గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ప్రమాదంలో చిన్నబ్బ తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నబ్బ మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చెట్ల నరికివేతపై ఫిర్యాదు

బంగారుపాళెం: మండలంలోని కొత్తపల్లె వద్ద మామిడి, కొబ్బరి చెట్ల నరికివేతపై బాధితులు సోమవారం ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మొగిలివెంకటగిరి రెవెన్యూ పరిధిలోని కొత్తపల్లె సమీపంలో గ్రామానికి చెందిన సుబ్రమణ్యానికి చెందిన 30 మామిడి, 20 కొబ్బరి చెట్లు, లోకేశ్వరానికి చెందిన 60 మామిడి, 20 కొబ్బరి, కృష్ణయ్యకు చెందిన 30 మామిడి, 10 కొబ్బరి చెట్లను నరికివేసినట్లు వెల్లడించారు. ఈ క్రమంలోనే పొలాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సైతం దుండగులు ధ్వంసం చేశారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


ఓటు రహస్యం

చిత్తూరు కలెక్టరేట్: ఓటు వేసే ప్రతి వ్యక్తీ తాను ఎవరికి ఓటు వేశాడనే విషయాన్ని రహస్యంగా ఉంచాలి. ఓటు ఎవరికి వేశామో పోలింగ్ స్టేషన్‌లో చెప్పకూడదు. ఎంత హెచ్చరించినా ఓటు వేసే పద్ధతిని పాటించకపోతే ఎన్నికల నియావళి 49 ఎం ప్రకారం సంబంధిత వ్యక్తిని ఓటు వేయనివ్వరు. సంబంధిత వ్యక్తికి అప్పటికే ఓటరు స్లిప్పు ఇచ్చి ఉంటే... ఆ స్లిప్పును తీసుకుని రద్దు చేస్తారు. ఎన్నికల పద్ధతి పాటించని కారణంగా అతడి పేరు ఎదుట ఓటు వేయనీయలేదు-నియమ భంగం జరిగింది అని సంబంధిత ఫారంలో రాసి పోలింగ్ స్టేషన్ ప్రిసైడింగ్ అధికారి సంతకం చేస్తారు.

లింక్‌పై క్లిక్... రూ.50 వేలు కట్

పలమనేరు: స్టేట్ బ్యాంకు పేరిట మొబైల్‌కు వచ్చిన ఒక లింక్‌పై క్లిక్ చేసిన పాపానికి వ్యక్తి ఖాతా నుంచి రూ.50 వేలు కట్ అయిన సంఘటన సోమవారం పలమనేరులో చోటుచేసుకుంది. పట్టణంలోని శ్రీనగర్‌కాలనీకి చెందిన ఎంకే వెంకటరత్నం మొబైల్ చూస్తుండగా ఎస్‌బీఐ నుంచి అప్‌డేట్ చేసుకోవాలని ఒక మెసేజ్ వచ్చింది. అందులో ఉన్న లింక్‌పై క్లిక్ చేయాలని అందులో ఉంది. అతను విషయం తెలియక దానిపై క్లిక్ చేశాడు. కాసేపటికే అతని ఖాతాలోంచి రూ.50 వేలు కట్ అయినట్టు మరో మెసేజ్ వచ్చింది. దీంతో లబోదిబోమంటూ స్థానిక బ్యాంకు వెళ్లి ఆపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై సైబర్ క్రైమ్ కేసు నమోదు చేసి విచారిస్తున్నట్టు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. సైబర్ క్రైమ్‌పై ప్రజలకు ఎంత అవగాహన కల్పించినా ఇలాంటి మోసాలకు గురవుతున్నారని, అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

టీడీపీ బ్యానర్ తొలగింపు


టీడీపీ నేతలు ఏర్పాటు చేసిన బ్యానర్ (ఫైల్)


తొలగించిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

గుడిపాల: మండలంలోని రామభద్రాపురంలో టీడీపీ నాయకులు భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. సోమవారం దీనిపై సాక్షి పత్రికలో టీడీపీకి కోడ్ వర్తించదా? అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. వెంటనే స్పందించిన అధికారులు టీడీపీ ఫ్లెక్సీ తొలగించాలని పంచాయతీ కార్యదర్శి దూర్వాసులును ఆదేశించారు. ఈ మేరకు ఆయన సదరు బ్యానర్‌ను తీయించారు.

కంపోస్టు యార్డులో అగ్నిప్రమాదం


మంటలు అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని లెనిన్ నగర్ మున్సిపల్ కంపోస్టు యార్డులో సోమవారం అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు హుటాహుటిన అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో భారీగా పొగ అలుముకోవడంతో స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. కార్పొరేషన్ కమిషనర్ అరుణ తమ సిబ్బందితో కలిసి కంపోస్టు యార్డును పరిశీలించారు.

టీడీపీ నేత వేడుకల్లో ఆర్టీసీ ఉద్యోగి


టీడీపీ నేత పుట్టినరోజు వేడుకలో గోవిందరాజులు

కుప్పం : టీడీపీ కుప్పం ఇన్‌చార్జి పీఎస్ మునిరత్నం పుట్టిన రోజు వేడుకల్లో ఆర్టీసీ ఉద్యోగి పాల్గొనడం సర్వత్రా విమర్శలకు దారి తీసింది. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రెండు రోజులగా నిర్వహించిన వేడుకల్లో అడవిబూదుగురుకు చెందిన ఆర్టీసీ కండక్టర్ గోవిందరాజులు పాల్గొని ప్రసంగించాడు. నేతల సన్మానంలో సైతం భాగస్వామయ్యాడు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడంపై పలువురు మండిపడుతున్నారు.